జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండలం రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ మంగళవారం 25 ఆగస్టు 2026 సంపుటి : 16 సంచిక : 204 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# చారిత్రాత్మక జాబ్ మేళా



- నియోజకవర్గంలో అతిపెద్ద జాబ్ మేళా
- వేల మందికి పైగా యువత
- 80 ప్రముఖ కంపెనీల హాజరు
- 1,246 మంది అభ్యర్థులకు ఉద్యోగ ఆఫర్లు
- స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలోని మదన్ మోహన్ ట్రస్ట్ నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ చరిత్రలోనే అతిపెద్ద స్థాయిలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు 10,000 మందికి పైగా ఉద్యోగార్థులు హాజరై తమ ప్రతిభను చాటుకునే అవకాశాన్ని పొందారు. ఈ మెగా జాబ్ మేళాలో 80 ప్రముఖ జాతీయ, బహుళజాతి సంస్థలు పాల్గొని వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను అందించాయి. ముఖ్యంగా మాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మాస్యూటికల్స్, సాఫ్ట్‌వేర్, ఐటీ, నాన్-ఐటీ, ఎలక్ట్రానిక్స్, వ్యవసాయం, ఏవియేషన్, మెడికల్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ తదితర రంగాలకు చెందిన సంస్థలు తమ నియామక ప్రక్రియను నిర్వహించాయి.

**ప్రముఖ సంస్థల భాగస్వామ్యం....!**

యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు అందించేందుకు అమెజాన్, సాంసంగ్, జియో, డాక్టర్ రెడ్డీస్, టాటా, ఎయిర్టెల్, ఎన్ఐఐటి,వంటి ప్రముఖ సంస్థలతో పాటు పలు ఫైనాన్షియల్, ఇన్సూరెన్స్ సంస్థలు కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొన్నాయి. అదేవిధంగా శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్ఐసి,వంటి - మిగతా 2లో

## ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో

# గ్రామ సభలు

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి.జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి.ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు.సోమవారం, ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కామారెడ్డి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రంలో సభలు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత బీఎల్ఓలు, చునావ్ పాఠశాల సభ్యులు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణపై బీఎల్ఓల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సభల వద్ద ఫారం-6, ఫారం-7, ఫారం-8, తదితర అవసరమైన ఫారాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.గ్రామ, వార్డు - మిగతా 2లో

## భారీ వృక్షాన్ని కొట్టేసిన వారిపై చర్యలేవి..?

- మహావృక్షం కొట్టేయడంతో మృతి చెందిన పక్షుల పిల్లలు
- చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారా..?
- చెట్టును కొట్టేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురి డిమాండ్






## వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత

# గడువులోగా పూర్తి చేయాలి

### రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2026 కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం రాష్ట్ర మంత్రి ఛాంబర్ నుండి, హైదరాబాద్ నుండి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులతో వనమహోత్సవం-2026 లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 56 శాతం లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని, కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని - మిగతా 2లో

## సంస్థాగత ప్రాంగణాల

# భద్రతకు ప్రత్యేక చర్యలు




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

విచ్చలవిడి కుక్కల నియంత్రణ, రేబిస్ నివారణకు సమన్వయ చర్యలు కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, క్రీడా సముదాయాలు, బస్‌స్టాండ్లు, రవాణా డిపోలు, రైల్వే స్టేషన్లు తదితర సంస్థాగత ప్రాంగణాల్లో ప్రజలు, విద్యార్థులు, సిబ్బంది, సందర్శకుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు జిల్లా సంస్థాగత ప్రాంగణాల భద్రతా కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ పర్యవేక్షణలో, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి సభ్య/కన్వీనర్‌గా కమిటీ కార్యకలాపాలను సమన్వయం చేయనున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ సంస్థాగత ప్రాంగణాల్లో విచ్చలవిడి కుక్కల నియంత్రణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రజలు మరియు సిబ్బంది భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రేబిస్ నివారణకు ప్రత్యేక చర్యలు రేబిస్ నివారించగల వ్యాధి అయినప్పటికీ, వ్యాధి లక్షణాలు ప్రారంభమైన అనంతరం అత్యంత ప్రమాదకరంగా మారుతుందని అధికారులు తెలిపారు. కుక్క కాటు, గీతలు లేదా లాలాజలం గాయపడిన చర్మం, శ్లేష్మ పొరలకు తగిలిన సందర్భాల్లో బాధితులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం - మిగతా 2లో

# రంజిత్ నాయక్ తండాలో వైభవంగా ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు పోసే కార్యక్రమం



**ఇందల్వాయి, ఆగస్టు 24,( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని రంజిత్ నాయక్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ఐదుగురు లబ్ధిదారుల గృహాలకు నేడు ఘనంగా ముగ్గు పోసే కార్యక్రమాన్ని చేపట్టారు. భూమి పూజ నిర్వహించి, లబ్ధిదారులు పాల్త్య లత, నిర్మల, పాల్త్య రేనా, సేవంత, సక్కు,లబ్ధిదారులకు అధికారికంగా ఇంటి నిర్మాణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, లబ్ధిదారులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్: రాజు నాయక్, ఉప సర్పంచ్ లత సురేందర్, సొసైటీ వైస్ చైర్మన్ మారుతీ నాయక్,వార్డు సభ్యులు రతన్, పి. సుజాత, లక్ష్మణ్, బి. సుజాత, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ చైర్మన్ వెంగల్ నాయక్,రతన్, అంబర్ సింగ్, మోహన్, పూజారి చందర్,బాబురావు, బైరి శ్రీను, కార్యదర్శి సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ గ్రామంలో 28 గుంటల భూమికి వేగంగా సర్వే పూర్తి చేసిన అధికారులు



**ఇందల్వాయి, ఆగస్టు 24, ( ప్రజా జ్యోతి ):** ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సోమవారం నాడు 28 గుంటల పట్టా భూమిని సర్వే అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి కొలతలు పూర్తి చేశారు. గ్రామానికి చెందిన ధర్మవరం అన్నమయ్యకు చెందిన సర్వే నంబర్ 233లోని 28 గుంటల పట్టా భూమికి సంబంధించి ఈ సర్వే నిర్వహించారు. భూమి సర్వే ప్రక్రియపై అవగాహన పెంచే క్రమంలో భాగంగా, ఈ 28 గుంటల విస్తీర్ణంలో సర్వే పూర్తి కావడానికి ఎంత సమయం పడుతుందనే అంశాన్ని అధికారులు స్వయంగా పర్యవేక్షించారు. సదరు భూమి ప్లేన్ ల్యాండ్ (సమతల నేల) కావడం, ఎటువంటి అవరోధాలు లేకపోవడంతో సర్వే సిబ్బంది ఆధునిక పరికరాల సహాయంతో కేవలం 15 నిమిషాల్లోనే కొలతల ప్రక్రియను వేగవంతంగా మరియు పారదర్శకంగా పూర్తి చేశారు. క్షేత్రస్థాయిలో సమస్యలు లేకుండా ఉంటే చాలా తక్కువ సమయంలోనే భూ సర్వే పూర్తి చేయవచ్చని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దర్శనం మోహన్ సర్పంచ్,ప్రవీణ్, గిరధవార్, ప్రభుత్వ సర్వేయర్ సుప్రియ, లైసెన్స్ సర్వేయర్లు పవన్, నితిన్, పలువురు స్థానిక రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ?రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఇందల్వాయి జడ్. పి ఎచ్. ఎస్,విద్యార్థుల ఎంపిక




**ఇందల్వాయి, ఆగస్టు 24, ( ప్రజా జ్యోతి ):** రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఇందల్వాయి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు భూపతి రాజేశ్వర్ తెలిపారు. గత శనివారం ఆర్మూర్ లోని విపిఎస్ పాఠశాలలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన ఇందల్వాయి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు నాగచైతన్య, ఈశ్వర్, గౌతమ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కాగా, ఈనెల 28, 29, 30 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో వీరు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, గోపి, శ్యామల కుమారి, శైలజ, అరుణ, సుజాత, నాగమణి, స్వప్న తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# మద్యానికి బానిసై యువకుడి బలవంత్ మరణం.

**నవీపేట్: (ప్రజా జ్యోతి)** మండలంలోని బినోల గ్రామానికి చెందిన మోహన్ వయసు 30 సంవత్సరాలు గల వ్యక్తి మద్యానికి బానిసై బలవంత్ మరణానికి పాల్పడ్డాడని సోమవారంఎస్సై సతీష్ తెలిపారు. ఆయన ఈరోజు గ్రామస్తుల సమాచారం మేరకు చెరువులో పడి ఉన్న మృతదేహాన్ని పరిశీలించి ప్రాథమికంగా నిర్ధారణ చేయడం అయిందని ఆయన తెలిపారు.

# కల్వర్టు నిర్మాణ పనుల వేగవంతం.



**నవీపేట్: (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లే ప్రధాన రహదారిలో కల్వర్టు నిర్మాణ పనులు వేగవంతంగా నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి పనులను కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ రాజేందర్ కుమార్ గౌడ్ వార్డు సభ్యులు యువకులు తదితరు పరిశీలించడం జరిగింది

# నాటు కాల్వను కబ్జా చేసి నిర్మిస్తున్న భవనంపై చర్యలు తీసుకోవాలి.



**నవీపేట్: (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని దర్యాపూర్ గ్రామ శివారులో నిజాంసాగర్ ప్రధాన కాలువ నుండి మాటు కాలువ ద్వారా చెరువులోకి నీటి నీ తరలించే ప్రధాన ఉపకారము కబ్జా చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్రమ కట్టడంపై కఠిన చర్యలు తీసుకొని రైతులను కాపాడాలని కాలనీవాసులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యువకులు రాజేందర్ గౌడ్ ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదిక

**రెంజల్ లో 12 ఫిర్యాదుల స్వీకరణ.**



**రెంజల్, ఆగష్టు 24(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో వారణాసి కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 12 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.అదే విదంగా గత వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఐదు పిర్యాదులకు మూడింటిని పరిష్కరించడం జరిగిందని మిగతా రెండింటిని పై అధికారుల దృష్టికి పంపించడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గిరిజ రాణి, తహసీల్దార్ శ్రావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్పెల్లింగ్ బి పోటీల్లో సత్యశోధక్ విద్యార్థుల ప్రతిభ



**సిరికొండ ప్రజా జ్యోతి 24** సిరికొండ మండల కేంద్రంలోని జాతీయ స్థాయి స్పెల్లింగ్ పోటీల్లో సత్యశోధక్ పాఠశాల విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి ప్రతిష్ఠాత్మక అవార్డులను సొంతం చేసుకున్నారు. పాఠశాలకు చెందిన సి.హెచ్. స్వేచ్ఛ స్పెల్లింగ్ మాస్ట్రో అవార్డును, ఎం. మేఘన "సూపర్ స్పెల్లర్ " అవార్డునులి అందుకుని పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో గల పి.ఎన్.ఎం. ఉన్నత పాఠశాలలో ఆదివారం విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి స్పెల్లింగ్ బీ పోటీల్లో సత్యశోధక్ పాఠశాల విద్యార్థినులు సి.హెచ్. స్వేచ్ఛ "స్పెల్లింగ్ మాస్ట్రో " అవార్డును, ఎం. మేఘన "సూపర్ స్పెల్లర్ " అవార్డును నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్ ప్రధాన కార్యదర్శి కె. తులసి ప్రసాద్, ప్రైవేట్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బి.ఎస్.ఎన్. మూర్తి, విశ్వం ఎడ్యుటెక్ డైరెక్టర్ ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థులను ప్రశంశించారు. ఆంగ్ల భాష ప్రాముఖ్యతను తెలుపుతూ విద్యార్థులకు ఆంగ్ల ప్రావీణ్యాన్ని పెంపొందించుటకు సూచనలు చేశారు. విద్యార్థినుల విశిష్ట ప్రతిభ పట్ల సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పోటీల్లో తమ విద్యార్థినులు ప్రతిభను చాటి ప్రతిష్ఠాత్మక అవార్డులను సాధించడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని వివిధ జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధం చేయడంలో ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుటెక్ ప్రతినిధులు వినాయక్, కిషోర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, అంకిత్, పూజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి -ఎస్ఐ కిరణ్ పాల్.




**ముప్కాల్,(ప్రజాజోతి ) ఆగస్టు 24** సోమవారం ఉదయం ముప్కాల్ మండల కేంద్రంలో ఎస్ఐ కె. కిరణ్ పాల్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న పలువురు వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడుపుతూ హెల్మెట్ ధరించకపోవడం సరైంది కాదని, రోడ్డు ప్రమాదంలో కుటుంబ యజమాని మృతి చెందితే ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వస్తుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా పోలీసుల పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని, రాత్రిపూట ఆయా గ్రామాల్లో కూడా పెట్రోలింగ్ చేస్తున్నామని తెలిపారు.

# ఆత్మలింగేశ్వర మందిరములో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

శ్రావణమాస రెండవ సోమవారం.. శివనామస్మరణతో మార్మోగిన **ఆత్మలింగేశ్వర ఆలయం..**





**ప్రజా జ్యోతి.బోధన ఆగస్టు 24** బోధన్ పట్టణంలోని బైపాసురోడ్డు పాండుచెరువు ఒడ్డునగల ప్రసిద్ధ శ్రీ ఆత్మలింగేశ్వరాలయంలో శ్రావణమాస రెండవ సోమవారం సందర్భంగా ఆలయ కమిటీ అధక్షుడు కొప్పాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, బిల్వార్చనలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు.శ్రావణమాస రెండవ సోమవారం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు సాంప్రదాయదుస్తులు ధరించి పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వేదపండితుల వేదఘోషలు, శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంను సంతరించుకుంది. శ్రావణమాసంలో పరమశివుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టఐస్వర్యాలు ,సౌభాగ్యం కలగాలని భక్తులు ప్రార్థించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు మరియు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు .

# రైతులకు తక్షణమే యూరియా ఇప్పించాలి..






**ప్రజా జ్యోతి. బోధన్ ఆగష్టు 24 :** బోధన్ పట్టణంలోని దుద్యాల్, దౌత్యల్, పాండు, బెల్లాల్ తర్ఫాల సన్నకారు రైతులకు యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ విజయకుమారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొందరు రైతుల దగ్గర స్మార్ట్ఫోన్లు లేక యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోలేకపోతున్నామని, స్మార్ట్ ఫోన్లు ఉన్నవారికి యూరియా బుక్ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని, వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. ఇట్టి యాప్ లో వస్తున్న టెక్నికల్ సమస్యను సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఇప్పటికి మాత్రం సొసైటీ ద్వారా మ్యాన్యువల్ పద్దతిలో పట్టాదారు పాసు పాసు బుక్కుల ఆధారంగా తక్షణమే యూరియా బస్తాలను ఇప్పించి ఆదుకోవాలని వినతిలో కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రైతులు హెచ్చరించారు.

# వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోటు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోయామని, ఇక నుండి కురిసే వర్షాల నీటిని ఒడిసిపట్టి, నిల్వచేసి సెప్టెంబర్ చివరి వారం లోగా 100 శాతం లక్ష్యాలను సాధించాలని తెలిపారు. అటవీ శాఖ నర్సరీలలో తగినన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని, గుర్తించబడిన ప్రాంతాలలో ఎంపిక చేసిన మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలను నాటడమే కాకుండా సంరక్షణ కూడా చేపట్టాలని, నాటిన ప్రతి మొక్క బ్రతికేలా చూడాలని, పశువులు, జంతువుల నుండి కాపాడేందుకు నాటిన మొక్కలకు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ లలో విరివిగా మొక్కలు నాటాలని, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేయాలని, దేవాలయాల ప్రాంగణాలలో ప్రత్యేకమైన ఎంపిక చేసిన మొక్కలను నాటేందుకు అటవీశాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయడంలో భాగంగా ప్రజలందరికీ తెలిసే విధంగా మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం- 2026 లో భాగంగా 24.66.లక్షల మొక్కలను లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటి వరకు 17.78 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, నిర్ణీత గడువులోగా 100 శాతం లక్ష్యాలను సాధించే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, అదనపు స్థానిక సంస్థలు కలెక్టర్ ఎన్ వై గిరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు

-మొదటిపేజీ తరువాయి

సభల్లో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని, జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించాలని సూచించారు. 01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారు ఫారం-6తో పాటు డిక్లరేషన్ ఫారం, అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు (లేదా) ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఫారం-8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు వివరించాలన్నారు. అర్హత లేకపోయినా జాబితాలో పేరు నమోదైన వారిని గుర్తించి, అదే నియోజకవర్గానికి చెందిన ఓటరు ఫారం-7 ద్వారా అభ్యంతరం సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లందరికీ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని సూచించారు. నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని తెలిపారు. విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణకు సంబంధించిన వివరాలను సక్రమంగా డాక్యుమెంటేషన్ చేసి, సభల ఫొటోలను బీఎల్ఓ రిజిస్టర్‌లో భద్రపరచాలని సూచించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వివరిస్తూ.. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 27న నిర్వహించనున్న గ్రామ సభలు, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. జిల్లాలోని నియోజకవర్గాల వారీగా అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించే విధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, ఎన్నికల సూపరింటెంట్ రాజేశ్వర్, తాసిల్దార్ హిమబిందు,తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో వినాయక విగ్రహానికి కాంగ్రెస్ నాయకుల విరాళం



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 24:** బీర్కూర్ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో వినాయక చవితి వేడుకల కోసం వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ వంతుగా రూ.7,000 విరాళంగా అందజేశారు. కాంగ్రెస్ నాయకులు అందించిన విరాళంతో వినాయక విగ్రహం ఏర్పాటు చేయనుండటంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజించి వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ

**-- అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్స్ ప్రచురణ అనంతరం చేపట్టాల్సిన సార్-2026 ప్రక్రియపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వివరించారు. ఈ సందర్భంగా సార్ ప్రక్రియలో ఇప్పటివరకు జరిగిన పురోగతిని వివరించడంతో పాటు, డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో మ్యాపింగ్ కాని ఓటర్లు మరియు గుర్తించిన అసంగతతలు గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అదేవిధంగా, మ్యాపింగ్ కాని ఓటర్లు మరియు ఇతర అంశాలకు సంబంధించి నోటీసుల జారీ, సంబంధిత పత్రాల స్వీకరణ, క్లెయిమ్స్, అబ్జెక్షన్స్‌పై విచారణ మరియు పరిష్కార ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు డ్రాఫ్ట్ ఓటరు జాబితాను పరిశీలించి, తమ పరిధిలోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలను నిర్ణీత విధానంలో సమర్పించాలని సూచించారు. అనంతరం డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్స్ ప్రతులను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అధికారికంగా అందజేశారు. సార్-2026 ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా మరియు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కోరారు.

# మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చారిత్రాత్మక జాబ్ మేళా

-మొదటిపేజీ తరువాయి



ప్రముఖ ఆర్థిక, బీమా సంస్థలు కూడా ఉద్యోగార్థులకు అవకాశాలు కల్పించాయి.

మెడికల్ రంగానికి చెందిన సంస్థలు, ఫార్మా కంపెనీలు, ఎలక్ట్రానిక్స్, తయారీ రంగ సంస్థలు, ఐటీ--సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వ్యవసాయ రంగ సంస్థలు, ఏవియేషన్‌తో పాటు ఇతర నాన్-ఐటీ రంగాలకు చెందిన సంస్థలు పాల్గొనడం ఈ జాబ్ మేళా ప్రత్యేకతగా నిలిచింది.

**వివిధ విద్యార్హతలు, నైపుణ్యాలు....!**

అనుభవాలకు అనుగుణంగా సంస్థలు ఉద్యోగ అవకాశాలను అందించడంతో ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా, ఐటీఐ, ఫార్మసీ, మెడికల్, ఇతర వృత్తి విద్యార్హతలు కలిగిన యువతకు తమకు అనువైన ఉద్యోగ అవకాశాలను అన్వేషించే అవకాశం లభించింది.

**1,246 మందికి స్పాట్ జాబ్ ఆఫర్లు...!**

జాబ్ మేళాలో నిర్వహించిన ఇంటర్వ్యూలు, ఎంపిక ప్రక్రియల అనంతరం 1,246 మంది అభ్యర్థులకు అక్కడికక్కడే ఉద్యోగ ఆఫర్లు లభించాయి. ఒకే వేదికపై ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగార్థులు పాల్గొని, ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో నేరుగా మాట్లాడి ఉద్యోగ అవకాశాలను పొందడం యువతలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ సొంత నియోజకవర్గంలోనే ఇంతటి స్థాయిలో కంపెనీలను ఒకే వేదిక పైకి తీసుకురావడం పట్ల యువత, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

**మదన్ మోహన్ రావు కి యువత కృతజ్ఞతలు..!**

జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువత ఎమ్మెల్యే మదన్ మోహన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది యువతకు ఒకే వేదికపై ప్రముఖ కంపెనీలను పరిచయం చేసి, తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం కేవలం ఆదాయం మాత్రమే కాదు అది వారి కుటుంబాలకు భరోసా, వారి భవిష్యత్తుకు పునాది. అలాంటి అవకాశాన్ని మా నియోజకవర్గంలోనే కల్పించినందుకు మదన్ మోహన్ కి కృతజ్ఞతలు అని పలువురు ఉద్యోగార్థులు తెలిపారు.

**యువతకు ఉపాధి...!**

నియోజకవర్గ అభివృద్ధికి మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, పరిశ్రమలు--యువత మధ్య వారధిగా నిలిచింది. వివిధ రంగాలకు చెందిన 80 సంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ఎల్లారెడ్డి నియోజకవర్గ యువతకు ఉద్యోగ మార్కెట్‌లో ఉన్న అవకాశాలపై అవగాహన పెరిగింది. 10,000 మందికి పైగా యువత పాల్గొనడం, 80 ప్రముఖ కంపెనీలు హాజరు కావడం, 1,246 మందికి అక్కడికక్కడే ఉద్యోగ ఆఫర్లు లభించడం ఈ మెగా జాబ్ మేళా విజయానికి నిదర్శనంగా నిలిచాయి.

**ఎల్లారెడ్డి నియోజకవర్గ యువతకు ఉపాధి...!**

నైపుణ్యాభివృద్ధి, స్వయం సాధికారత దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు మదన్ మోహన్ ట్రస్ట్ కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు. యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ..ఎల్లారెడ్డి నియోజకవర్గ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించిన మెగా జాబ్ మేళాగా ఈ కార్యక్రమం నిలిచింది.

# భారీ వృక్షాన్ని కొట్టేసిన వారిపై చర్యలేవి..?

**నస్రుల్లాబాద్, ప్రజాజ్యోతి ఆగస్టు 24:** రెండు దశాబ్దాల క్రితం నాటి మహా వృక్షాన్ని కొందరు కొట్టేసిన ఘటనలో అధికారులు చర్యలు తీసుకుంటారా..? లేదా.? అనే విషయంలో సందిగ్ధం నెలకొంది. ఈ విషయంలో సంబంధిత శాఖ అధికారులను ఫోన్లో సంప్రదించగా వారు స్పందించలేదు. కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం అంకోల్ తండాలో బస్టాండ్ పక్కనే ఉన్న ఓ భారీ వృక్షాన్ని కొందరు కొట్టేయడంతో ఈ విషయం సంబంధిత శాఖ అధికారుల దృష్టికి ఫిర్యాదు వెళ్లింది. దీనిపై అధికారులు చర్యలు తీసుకుంటారా..? లేక వారిని వదిలేస్తారా.? అనే ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

**మృతి చెందిన పక్షుల పిల్లలు..**

20ఏండ్ల క్రితం నాటి మహా వృక్షం కావడంతో ఈ వృక్షంపై భారీగా పక్షులు తమ నివాసాలను ఏర్పర్చుకున్నాయి. ఇదిలా ఉండగా కొందరు ఈ వృక్షాన్ని కొట్టేయడంతో పక్షులకు చెందిన పలు పిల్లలు రోడ్డుపై పడి మృత్యువాత పడ్డాయి. దీంతో పక్షు ప్రేమికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**అనుమతులు లేకుండానే కొట్టేశారు...?**

భారీ వృక్షాలను కొట్టేయాలంటే సంబందిత శాఖ అధికారుల అనుమతి తప్పనిసరి. కానీ నస్రుల్లాబాద్ మండలం అంకోల్ తండా బస్టాండ్ ప్రాంతంలో ఉన్న భారీ వృక్షాన్ని కొందరు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే కొట్టేయడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**పక్షుల వాలుతున్నాయనే కారణంతో కొట్టేశారటా..?**

రెండు దశాబ్దాల కాలం నాటి భారీ వృక్షం కావడంతో ఈ వృక్షంపై పలు పక్షులు నివాసముంటున్నాయి. ఈ వృక్షం తండాకు దూరాన ఉన్నప్పటికీ తమకు పక్షుల వల్ల ఇబ్బందులు వస్తున్నాయని కారణం చూపి చెట్టును కొట్టివేయడం, దీంతో పలు పక్షుల పిల్లలు మృతి చెందడం తో పక్షుప్రేమికులు దీనిపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మహా వృక్షాన్ని కూల్చి వేసినా వారిపై చర్యలు తీసుకుంటారా..? లేక షరా మామూలుగా వదిలేస్తారా..? అనేది వేచి చూడాల్సిందే.

# జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహణ




**సదాశివనగర్, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్ నందు జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. తదనంతరం భౌతికశాస్త్ర విభాగాధిపతి ఎస్. కృష్ణవేణి. మాట్లాడుతూ భారత్ 2026 అధికారిక థీమ్ వికసిత్ భారత్ దిశగా ఆవిష్కరిస్తూ, సహకరిస్తూ, ప్రపంచ అంతరిక్ష నాయకత్వాన్ని ఆకాంక్షిస్తూ అనే అంశాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. మరియు విద్యార్థులు స్పేస్ ని గురించి పోస్టర్ ప్రెసెంటేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాదాస్పద భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు. పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి.



**రెంజల్, ఆగస్టు 24(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ ముఖ్య సలహాదారు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించి మండలంలోని భూ సమస్యలు, పెండింగ్ దరఖాస్తులపై వివరాలు తెలుసుకున్నారు. నిషేధిత జాబితాలో ఉన్న వివాదాస్పద భూముల సమస్యలను త్వరలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట రీ-సర్వే నిర్వహించి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. రైతులు తమ సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో వారణాసి కమలాకర్, ఎంపీవో గిరిజ రాణి,ఆర్ఐ ఫహీం, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, కాంగ్రెస్ మండలధ్యక్షులు మొబీన్ ఖాన్, నాగభూషణ్ రెడ్డి, జావీదొద్దీన్, సాయి బాబా గౌడ్, ఆసాని అనిల్, కుర్మే శీను తదితరులు పాల్గొన్నారు...

# నారాయణ కుటుంబానికి పరామర్శ



**ధర్పల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 24** ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందిన బిజెపి దళిత నాయకుడు మేతరి నారాయణ కుటుంబాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి సోమవారం రోజు సాయంత్రం పరామర్శించారు పార్టీ శ్రేణుల రాకతో భావోద్వేగానికి గురైన నారాయణ కుటుంబ సభ్యులు రోదిస్తు ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం తాము కష్టపడి కూడబెట్టిన డబ్బులతో ప్లాటు కొనుగోలు చేయగా నారాయణను నమ్మించి కొందరు మోసం చేశారని పార్టీ శ్రేణుల ముందు బోరున విలపించారు ఎలాగైనా వారి నుండి తమకు డబ్బులు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలంటూ పార్టీ శ్రేణులను వేడుకున్నారు తమకు రావాల్సిన డబ్బుల కోసం బెంగతోనే నారాయణ మృతి చెందినట్లు బాధితులు వాపోయారు ఈ సందర్భంగా నారాయణ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని పార్టీ శ్రేణులు ఓదార్చారు భారతీయ జనతా పార్టీకి నారాయణ చేసిన సేవలను మర్చిపోలేమని దినేష్ కులచారి గుర్తు చేశారు నారాయణ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఆయన వెంట బిజెపి మండల శాఖ అధ్యక్షుడు జిర్ర మహిపాల్ మాజీ సర్పంచ్ కర్క గంగారెడ్డి పాల్ది గంగాధర్ సరిచంద్ నాయక్ ఉన్నరు

# మానసిక విభాగం పిల్లలు రాఖీలు తయారు





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బిక్కునూరు మండలం లోని దివ్యాంగుల పునరావాస కేంద్రం లోని మానసిక విభాగం పిల్లలు రాఖీలు తయారు చేయడం అయినది. మానసిక దివ్యాంగులకు చిన్న చిన్న నైపుణ్యల శిక్షణ లు ఇవ్వడం జరుగుతుంది. ఇట్టి శిక్షణ లో భాగంగా వివిధ డిజైన్ లలో 250 రాకీలను వివిధ రూపాలలో ఆకర్షణీయంగా తయ్యారు చేసి వారి నైపుణ్యాలు ప్రదర్శించడం జరిగినది. ఈ రోజు ఇట్టి స్పెషల్ రాఖీలును జిల్లా కలెక్టర్ కార్యాలయం ఐ డి ఓ సి వద్ద ప్రత్యేకం గా ఒక్క స్టాల్ నీ ఏర్పాటు చేసి విక్రేంచడం జరిగినది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు కలెక్టర్ దామోదర్ రెడ్డి, అదనపు డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా అధికారులు మరియు డిపిఎం లు ఇట్టి స్టాల్ సందర్శించడం అయింది. అదనపు కలెక్టర్ గారు రాఖీలు తయారు చేసిన పిల్లలను మనస్సు పూర్తిగా అభినందించడమైనది. మానసిక దివ్యాంగుల ప్రయత్నాన్ని జిల్లా అధికారులు అందరూ అభినందించి రాఖీలు కొనుగోలు చేసి రాఖీలు తయారు చేసిన దివ్యాంగ పిల్లలను ప్రోత్సహించడం అయినది. ఎన్నైచ్చి పిల్లలు జిల్లా అదనపు కలెక్టర్ లు (రెవెన్యూ కు, డి ఆర్ డి ఓ కి జిల్లా అధికారులకు రాఖీలు కట్టి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

# సంస్థాగత ప్రాంగణాల భద్రతకు ప్రత్యేక చర్యలు

-మొదటిపేజీ తరువాయి

-మొదటిపేజీ తరువాయి

చేయకుండా వెంటనే వైద్య సేవలు పొందాలని సూచించారు. సంస్థాగత ప్రాంగణాల్లోకి విచ్చలవిడి కుక్కలు ప్రవేశించకుండా గేట్లు, ప్రహరీ గోడలు, చెత్త నిర్వహణ ప్రాంతాలు, ఇతర సున్నిత ప్రాంతాలను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**నోడల్ అధికారుల నియామకం**

జిల్లాలోని సంబంధిత ఆసుపత్రులు, విద్యాసంస్థలు, క్రీడా సముదాయాలు, బస్‌స్టాండ్లు, రవాణా డిపోలు, రైల్వే స్టేషన్లు తదితర సంస్థాగత ప్రాంగణాల్లో నోడల్ అధికారులను నియమించి భద్రతా చర్యలు, విచ్చలవిడి కుక్కల ప్రవేశ నివారణ, కుక్కల దాడులు, కాటు ఘటనలకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని నిర్ణయించారు.

**మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలకు బాధ్యత**

విచ్చలవిడి కుక్కల నియంత్రణ, అవసరమైన ప్రాంతాల్లో స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్, మానవీయ నిర్వహణ చర్యలను సంబంధిత మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు చేపట్టాలని సూచించారు. సంస్థాగత ప్రాంగణాల్లోకి కుక్కలు ప్రవేశించకుండా సంబంధిత సంస్థలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.

పశుసంవర్ధక శాఖ సమన్వయం

జిల్లా పశుసంవర్ధక మరియు పశువైద్య శాఖ అధికారులు స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకుని విచ్చలవిడి కుక్కల స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ తదితర సాంకేతిక చర్యలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని, చేపట్టిన చర్యలపై కాలానుగుణంగా నివేదికలు సమర్పించాలని సూచించారు.

యాంటీ రేబిస్ వ్యాక్సిన్, రేబిస్‌ఇమ్యూనోగ్లోబ్యులిన్ అందుబాటులో ఉండాలి

అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ (ఏఆర్వీ), రేబిస్ ఇమ్యూనోగ్లోబ్యులిన్ (ఆర్ఐజీ)తో పాటు అవసరమైన వైద్య సేవలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖను ఆదేశించారు. వ్యాక్సిన్ నిల్వలు, సరఫరా, సేవల లభ్యతను క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు.

విస్తృత అవగాహన కార్యక్రమాలు

విద్యార్థులు, సిబ్బంది, రోగులు, సందర్శకులు, రవాణా సిబ్బంది తదితరులకు విచ్చలవిడి కుక్కల పట్ల సురక్షితంగా వ్యవహరించడం, కుక్క కాటు జరిగిన వెంటనే సమాచారం ఇవ్వడం, తక్షణ వైద్య చికిత్స పొందడం వంటి అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

ఘటనలపై తక్షణ సమాచారం

ఏదైనా సంస్థాగత ప్రాంగణంలోకి విచ్చలవిడి కుక్కలు ప్రవేశించినా, కుక్క దాడి లేదా కాటు ఘటన జరిగినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన సరిదిద్దే చర్యలు చేపట్టాలని కమిటీ నిర్ణయించింది.

**నెలవారీ సమీక్ష**

జిల్లా సంస్థాగత ప్రాంగణాల భద్రతా కమిటీ నెలకు ఒకసారి లేదా అవసరాన్ని బట్టి మరింత తరచుగా సమావేశమై వివిధ శాఖలు, సంస్థలు చేపడుతున్న చర్యల అమలు తీరును సమీక్షించనుంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించి ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, నివారణ చర్యల ప్రభావాన్ని అంచనా వేయనుంది. సంబంధిత శాఖలు, సంస్థల అధిపతులు చేపట్టిన చర్యలు, ఎదురవుతున్న సమస్యలు, పరిష్కరించాల్సిన అంశాలు, జరిగిన ఘటనల వివరాలతో కూడిన అమలు నివేదికను జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి ద్వారా కమిటీ సభ్య/కన్వీనర్‌కు సమర్పించాలని సూచించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏఆర్వీ, ఆర్ఐజీ లభ్యత, రేబిస్ నిరోధక వైద్య సేవలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

**ప్రజలకు విజ్ఞప్తి**

కుక్క కాటు లేదా గీత పడిన సందర్భంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లేదా ఆసుపత్రిని సంప్రదించాలని అధికారులు సూచించారు. గాయాన్ని వీలైనంత త్వరగా సబ్బు మరియు ప్రవహించే నీటితో బాగా కడిగి, వైద్యుల సూచన మేరకు యాంటీ రేబిస్ చికిత్స తీసుకోవాలని తెలిపారు. సకాలంలో సరైన వైద్య చికిత్స పొందడం ద్వారా రేబిస్‌ను నివారించవచ్చని పేర్కొన్నారు.

# ఆధునిక భారతంలో మారని తీరు కుల బహిష్కరణ..?





**-- సమాజానికి అపచారమే..!**

**-- సామాజిక బహిష్కరణ నేరం..?**

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని గిరిజన తండా లో కుల బహిష్కరణ జరిగిందని కొన్ని బాధిత కుటుంబాలు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన పై సంబంధిత బాధితుల ఫిర్యాదు పై అధికారులలో ఇంకా క్లారిటీ లేదు..? ఆ యొక్క బాధిత కుటుంబాలు సభ్య సమాజంలో గౌరవంగా బతకాలనుకున్న ఆ కుటుంబాలకు "బాసట" లేకుండా చేస్తున్నారని బాధిత కుటుంబం వాపోయింది. బాధితులు తెలిపిన సమాచారం ప్రకారం సవాయి రామ్, బాల్ సింగ్, బాబ్యా, తారాచంద్, బాబు కుటుంబాలను గిరిజన పండగ సందర్భంగా ప్రాధాన్యత ఇవ్వలేదని వారిని బహిష్కరించారని బాధితులు స్థానిక సంబంధ పోలీస్ స్టేషన్, స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని బాధితులు తెలిపారు.

**ఇంకా ఈ కుల బహిష్కరణలు..!**

అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపుతూ, డిజిటల్ విప్లవంతో దూసుకుపోతున్న మన దేశంలో కొన్ని గ్రామాలు, ప్రాంతాల్లో ఇంకా 'కుల బహిష్కరణ' లాంటి దురాచారాలు సజీవంగా ఉండటం సామాజిక పురోగతికి పెద్ద మచ్చ. సామాజికంగా ఒక కుటుంబాన్ని లేదా వ్యక్తిని ఒంటరిని చేయడం మానవ హక్కుల ఉల్లంఘనే కాకుండా, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల నిరాకరణకు దారితీస్తోంది.

**రాజ్యాంగం మరియు చట్టపరమైన రక్షణలు**

**ప్రాథమిక హక్కులు..!**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రతీ ఒక్కరికీ సమానత్వాన్ని, ఆర్టికల్ 21 స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పిస్తున్నాయి. కుల బహిష్కరణ వల్ల ఈ ప్రాథమిక హక్కులు తీవ్రంగా భంగపడతాయి. కుల పంచాయతీలు లేదా వర్గాల పెద్దలు సమాజం నుండి ఎవరినైనా వెలివేస్తే అది కఠినమైన క్రిమినల్ నేరం. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు ఇండియన్ న్యాయ సంహిత మరియు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయవచ్చు.

**ప్రత్యేక చట్టాల అవసరం..!**

మహారాష్ట్ర తరహాలోనే సామాజిక బహిష్కరణకు వ్యతిరేకంగా అన్ని రాష్ట్రాల్లోనూ ప్రత్యేక చట్టాలు తెచ్చి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

**బాధితుల వేదన -- సామాజిక పర్యవసానాలు**

ఒక కుటుంబాన్ని బహిష్కరించడం అంటే కేవలం మాటలతో ముగించడం కాదు. కిరాణా కొట్టులో వస్తువులు ఇవ్వకపోవడం, తాగునీటి వసతి నిలిపివేయడం, పండగలు-శుభకార్యాలకు రానివ్వకపోవడం, ఆఖరికి వైద్యం లేదా రవాణా సదుపాయాలు అందకుండా చేయడం వంటి అమానుష చర్యలకు పాల్పడతారు. దీనివల్ల బాధితులు తీవ్రమైన ఆర్థిక, మానసిక కుంగుబాటుకు గురవుతున్నారు.

**పరిష్కారం ఎక్కడ ఉందంటే...?**

తక్షణ పోలీసు చర్యలు బహిష్కరణ వార్తలు రాగానే రెవెన్యూ మరియు పోలీసు యంత్రాంగం వేగంగా స్పందించి బాధితులకు పూర్తి రక్షణ కల్పించాలి. చట్టపరమైన చైతన్యం గ్రామీణ ప్రాంతాల్లో 'సామాజిక బహిష్కరణ నేరం' అని స్పష్టం చేస్తూ ప్రజలకు, పంచాయతీ ప్రతినిధులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి. పాతకాలపు మూఢాచారాలు, కుల ఆధిపత్య ఆలోచనలను పక్కనబెట్టి సమాజంలో మార్పు కోసం యువత ముందుకు రావాలి. సంస్కృతి, సంప్రదాయాల పేరుతో రాజ్యాంగాన్ని, మానవత్వాన్ని కాలరాసే హక్కు ఎవరికీ లేదు. మనుషులందరూ సమానమే అనే భావనను విస్తరింపజేసి, కుల బహిష్కరణలు లేని సమసమాజాన్ని నిర్మించడమే నిజమైన ప్రగతి. ఇకనైనా ఈ యొక్క సభ్య సమాజంలో గౌరవంగా ఉండడానికి అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు కోరుతున్నారు.

## ఫీజు బకాయిల విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి



**ఎల్లారెడ్డి, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి )** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షకు మద్దతుగా ఎల్లారెడ్డి బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేష్ అధ్యక్షతన ఎల్లారెడ్డి పట్టణంలోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఫీజు బకాయిల విడుదల కోసం అంబేద్కర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకుండా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కళాశాల యాజమాన్యాలు ఫీజు బకాయిల కారణంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో వారి ఉన్నత చదువులు, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, కాంగ్రెస్ పాలనలో విద్యార్థుల పరిస్థితి దీన స్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల భవితను కాపాడాలని, లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రతరం చేస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్ గారు, మండల అధ్యక్షులు పెద్దేండ్ల నర్సింలు, సీనియర్ నాయకులు సాయిలు,, యువ నాయకులు బంజపల్లి శివ , అగల్ దివిటీ గజనన్ , జంగం శివ తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో ఆటోల బంద్ విజయవంతం



**గాంధారి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి )** రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు, కామారెడ్డి జిల్లా జేఏసీ అధ్యక్షుడు బోదాస్ నర్సింలు ఆదేశాల మేరకు గాంధారి మండల కేంద్రంలో సోమవారం ఆటో డ్రైవర్లు సంపూర్ణ బంద్ నిర్వహించారు. ఆటోలను నిలిపివేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ ఐక్యత వర్ధిల్లాలి, ఆటో డ్రైవర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. బంద్‌ను విజయవంతం చేసిన ఆటో డ్రైవర్లకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కామెల్లి కృష్ణతో పాటు షేక్ మహబూబ్, గోవర్ధన్, ప్రవీణ్‌గౌడ్, గౌస్, శ్రీకాంత్, గంగరాజు, కాశీరాం తదితరులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## పద్మాజివాడిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

**--263 మందికి పరీక్షలు నిర్వహణ**



**సదాశివనగర్, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని పద్మాజీ వాడి గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్టు సర్పంచ్ లోకి సుబ్బారావు. తెలిపారు ఈ శిబిరాన్ని హైదరాబాద్ మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. రోగులకు ఉచితంగా బీపీ షుగర్ నరాల బలహీనత దగ్గు దమ్ము గ్యాస్ ట్రబుల్ అల్సర్ గొంతు నొప్పి జ్వరం పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 263 మందికి పరీక్షలు నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి



**ఎల్లారెడ్డి/ లింగంపేట, ఆగస్టు -24(ప్రజా జ్యోతి )** పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఫీజుల బకాయి - బీజేపీ లడాయి కార్యక్రమంలో భాగంగా సోమవారం లింగంపేట మండల బీజేపీ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్ మాట్లాడుతూ - రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని విద్యా సంవత్సరాలుగా సుమారు 1500 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించడం లేదని, ఇది సరికాదన్నారు. ఫీజులు కట్టలేక విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులకు గురై, కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువు మానేసి కూలీ పనులు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని, అంబేద్కర్ రాజ్యాంగంలో ఇచ్చిన విద్యా హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సని దత్తు రాములు, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు రాజారాం రమేష్, బీజేపీ మాజీ మండల బీజేవైఎం అధ్యక్షులు అనిల్ కుమార్, బీజేపీ పట్టణ అధ్యక్షులు నరేష్, భగవాన్, బీజేపీ సీనియర్ నాయకులు శివన్న, నవీన్ కుమార్, బీజేవైఎం బాణాపూర్ గ్రామ అధ్యక్షులు రాకేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వంట కార్మికుల వినతి




**ఎల్లారెడ్డి, ఆగస్టు -24(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ప్రజావాణిలో ఎంపీడీఓ తాహేరా బేగంకు వినతి పత్రం అందజేశారు. 2023, 2024 సంవత్సరాలకు సంబంధించిన 9 నెలల అల్పాహార పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కొత్తగా ప్రారంభించే అల్పాహార పథకాన్ని వంట కార్మికులతోనే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అల్పాహారానికి సంబంధించిన విధివిధానాలు ప్రకటించి, గ్యాస్ తో సహా వంట సరుకులన్నీ ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు అందించే అల్పాహార బాధ్యతను మధ్యాహ్న భోజన కార్మికులకే అప్పగించాలి, సెంట్రలైజ్డ్ కిచెన్ పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన రూ. 10 వేల వేతన హామీని వెంటనే అమలు చేయాలని, కోడిగుడ్లు, గ్యాస్, నిత్యావసర వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. వంట కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు, ప్రతి విద్యార్థికి మెస్ చార్జీ రూ. 25/- చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హేమలత, అంబవ్వ సువర్ణ, గోపాల్, రజాక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మాస్ ప్లాంటేషన్

**గాంధారి ఆగస్టు 24 (ప్రజాజ్యోతి)** వన మహోత్సవంలో భాగంగా గాంధారి మండల కేంద్రంలోని క్రికెట్ స్టేడియంలో మంగళవారం ఉదయం 10 గంటలకు మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజేశ్వర్, తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు. అలాగే సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అప్లికేషన్ మొత్తం -13 రావడం జరిగిందని అధికారులు తెలిపారు.

## శాసనసభ ఎస్సీ కులాల సంక్షేమ కమిటీ తొలి భేటీ

**కరీంనగర్ :** దళితుల సంక్షేమంపై చర్చహైదరాబాద్ లోని తెలంగాణ శాసనసభ స్పీకర్ ఛాంబర్ అసెంబ్లీ భవనంలో సోమవారం షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ తొలి సమావేశం జరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాత సంక్షేమ పథకాల ప్రభావంపై సమీక్ష చేపట్టాలని సభ్యులు సూచించారు. ఎస్సీ వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, ఉపాధి, గృహ, భూ పంపిణీ, ఆర్థిక అభివృద్ధి పథకాల అమలుపై చర్చ జరిగింది. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, గురుకులాలు, హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సమావేశం అభిప్రాయపడింది. ఎస్సీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, విద్యా అవకాశాలు, ఉపాధి కల్పన వంటి అంశాలపై జిల్లా స్థాయి సమీక్షలు నిర్వహించాలని సమావేశం ప్రతిపాదించింది. ప్రభుత్వ శాఖల అధికారులు, సంక్షేమ శాఖల నుంచి సమగ్ర వివరాలు తీసుకుని, అవసరమైతే జిల్లాల పర్యటనలు చేపట్టాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్, ఎడ్మ బొజ్జు, కేఆర్ నాగరాజు, కె.మాణిక్ రావు, విజయుడు, కౌన్సిల్ సభ్యులు పింగిళి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్యతోపాటు ఆయా సభల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్థులను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. ?సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 27 దరఖాస్తులను స్వీకరించారు. ?ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా పరిష్కరించి పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పట్ల అధికారులు స్పందిస్తూ, వినతులను పరిష్కరించాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయమైన ప్రధాన రహదారి

**మిర్యాలగూడ :** పట్టణంలోని ఈదులగూడ చౌరస్తా వద్ద ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై ఏర్పడిన భారీ గుంతల్లో కొద్దిపాటి వర్షానికే నీరు నిలిచిపోవడంతో గుంతలు కనిపించకుండా పోతున్నాయి. దీంతో మలుపు వద్ద ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో రహదారి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను శాశ్వతంగా పూడ్చడంతో పాటు, ప్రమాదకరమైన మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, అవసరమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## 22ఏపై ప్రభుత్వమే చిత్తశుద్ధితో వుంది కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్ :** 22ఏ భూముల సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి అధికారులతో సమీక్షించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారని తెలిపారు. కలెక్టర్, రెవెన్యూ అధికారులు విచారణ జరుపుతున్నందున 22ఏ పరిధిలో ఉన్న వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటుండగా ప్రతిపక్షాలు ధర్నాలు, ఆందోళనల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూడటం విడ్డూరమన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ధరణి పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసి భూదందాలకు పాల్పడ్డారని ఆరోపించారు. 22ఏ బాధితుల పక్షాన ప్రభుత్వం నిలుస్తుందని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళను వేధించిన వ్యక్తి అరెస్ట్

**కరీంనగర్ రూరల్ :** మమ్మక్కల్ గ్రామానికి చెందిన ఓ వివాహితను బెదిరించి లైంగికంగా వేధించిన సీతారాంపూర్‌కు చెందిన బైక్ మెకానిక్ మెడిదొడ్డి సాయికుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరిచయాన్ని ఆసరాగా చేసుకుని ఫోన్‌లు, మెసేజ్‌లు చేయడంతో పాటు భర్త లేని సమయంలో ఇంటికి వచ్చి బెదిరించి వేధించినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలు, సాక్షుల వాంగ్మూలాలను సేకరించారు. పరారీలో ఉన్న సాయికుమార్ గణేశ్‌నగర్‌లోని తన బైక్ మెకానిక్ షాపు వద్ద ఉన్నట్లు సమాచారం అందడంతో కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బాధితురాలికి భరోసా సెంటర్ ద్వారా సహాయం అందించి, వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

## వెలుగులోకి " ఖని " ప్రయాణ ప్రాంగణం.

**గోదావరిఖని:** గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవతో వెలుగులోకి ప్రయాణ ప్రాంగణం రావడం స్థానిక ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు సుందరంగా కనిపించే విధంగా ప్రయాణ ప్రాంగణం కు అడ్డుగా ఉన్న చెట్లను, దుకాణాలను తొలగించడం మూలంగా గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం అందరికీ కనిపించేలా విధంగా సుందరంగా తయారు చేశారు. ఇంతకు పూర్వము గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం భారీ చెట్ల మూలంగా, దుకాణాల సముదాయంతో ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు, ప్రజలకు కనిపించకపోవడంతో ప్రయాణ ప్రాంగణం ఎక్కడ ఉంది అని తెలిసేది కాదు ప్రస్తుతము ప్రయాణ ప్రాంగణం కు అడ్డుగా ఉన్న వాటిని తొలగించడంతో ప్రయాణికులకు, ప్రజలకు గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం అందరికీ కనిపించేలాగా రాత్రి పూట ఐమాక్స్ లైటింగ్లతో సుందరంగా కనిపించేలాగా స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవ తీసుకున్నారు. ప్రయాణం ప్రాంగణం ముందు భారీ వాహనాలకు, ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న ఆటోలను సైతం ప్రయాణ ప్రాంగణానికి దూరంగా మార్చారు. గోదావరిఖని ప్రయాణికులకు ప్రయాణ ప్రాంగణం కనిపించేలాగా చేసిన రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ కు స్థానిక ప్రజలు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

# 22ఏ నిషేధిత భూముల నుంచి పట్టా భూములను తొలగించాలి

## మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్ :** రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ సెక్షన్‌ను దుర్వినియోగం చేస్తూ పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడం సరికాదని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న అర్హత కలిగిన పట్టా భూములను వెంటనే తొలగించి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. భూ బాధితులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ. ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ తదితర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని 22ఏ సెక్షన్ ఉద్దేశించబడిందన్నారు. అయితే ఆ నిబంధనలను ఆధారంగా చేసుకుని ప్రైవేటు పట్టా భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వేలాది మంది భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 22ఏ 2 నిబంధనల ప్రకారం నిషేధిత జాబితాలో భూములను చేర్చే ప్రక్రియను చట్టబద్ధంగా చేపట్టాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కేవలం తహసీల్దార్, ఆర్డీవో లేదా జిల్లా కలెక్టర్ స్థాయిలోనే సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో చేర్చడం సాధ్యం కాదని, ప్రభుత్వ స్థాయిలో నిర్దేశిత ప్రక్రియను పాటించాల్సి ఉంటుందని అన్నారు. నిషేధిత జాబితాలో చేర్చిన భూముల విషయంలో భూ యజమానులకు న్యాయం జరిగేలా సమగ్రంగా పరిశీలించాలని కోరారు. ప్రైవేటు పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చే విషయంలో చట్టపం ˘మైన ప్రక్రియను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 22ఏ సెక్షన్‌ను రాజకీయ ప్రయోజనాలు, అవినీతికి వేదికగా మార్చిందని ఆయన ఆరోపించారు. పట్టాదారులకు సరైన నోటీసులు ఇవ్వకుండా, నిర్దేశిత ప్రక్రియను పాటించకుండా వేలాది ఎకరాల భూములు, వేలాది ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని విమర్శించారు. ఊర్లకు ఊర్లే నిషేధిత జాబితాలో. కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని రేకుర్తి, కొత్తయాస్వాడ, విద్యానగర్, కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పట్టా భూములు 22ఏ జాబితాలోకి వెళ్లాయని గంగుల కమలాకర్ తెలిపారు. రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి ప్రాంతాల్లో 22ఏ కారణంగా వేలాది మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఇటీవల వచ్చిన నివేదికలు కూడా పేర్కొంటున్నాయన్నారు గ్రామపంచాయతీ, మున్సిపల్ అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్న వారు, ఏళ్ల



తరబడి భూములను అనుభవిస్తున్న పట్టాదారులు సైతం ఇప్పుడు వాటిని విక్రయించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్య, వైద్యం, వివాహాలు, కుటుంబ అవసరాల కోసం భూములను విక్రయించుకోవాల్సిన సమయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం తో బాధితులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. భూముల రికార్డుల విషయంలో ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు సమగ్రంగా పరిశీలించి స్పష్టత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఒకవైపు అర్హత కలిగిన పట్టా భూములను 22ఏ జాబితాలో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, మరోవైపు ప్రభుత్వ ప్రయోజనాల కోసం సేకరించిన భూముల రికార్డులు సరిచేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. రెవెన్యూ మంత్రి రాజీనామా చేయాలి రాష్ట్రవ్యాప్తంగా 22ఏ సెక్షన్ దుర్వినియోగంపై నైతిక బాధ్యత వహించి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలని గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలోని రేకుర్తి, కొత్తయాస్వాడ, విద్యానగర్, కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో నిషేధిత జాబితాలో చేర్చిన అర్హత కలిగిన పట్టా భూములను వెంటనే 22ఏ నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని గంగుల కమలాకర్ హెచ్చరించారు. అవసరమైతే పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి 'చలో సెక్రటేరియట్' కార్యక్రమానికి పిలుపునిస్తామని స్పష్టం చేశారు. భూ బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ వారి తరపున పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, టిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, పలువురు టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, భూ బాధితులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న దర్శనం మరియు ఆర్జితసేవలు టికెట్లు విడుదల

**సెప్టెంబరు నెలకు సంబంధించి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనాలు మరియు ఆర్జితసేవా టికెట్లు ఈ నెల 25న విడుదల**

**రాష్ట్ర ప్రభుత్వ మనమిత్ర వాట్సప్ ద్వారా టికెట్లు పొందే అవకాశం**

**ఏ.పి.టి.ఎస్ వారి వెబ్‌సైట్ లిలిలి.బిఎబ.జీజూ.ఐనీల.తిని ద్వారా కూడా టికెట్లు పొందే సదుపాయం.**

**టికెట్ల లభ్యతను బట్టి ఒక గంట ముందువరకు కూడా ఆర్జితసేవా టికెట్లు పొందే ఏర్పాటు**

**కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు**

**శ్రీశైలం :** సెప్టెంబరు మాసానికి సంబంధించి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర, అతిశీఘ్రదర్శనం మరియు ఆర్జితసేవాటికెట్లను రేపు (25.08.2026) విడుదల చేయనున్నట్లు కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు తెలిపారు. భక్తులు సులభంగా ఆయా టికెట్లు పొందేందుకు వీలుగా 90శాతం టికెట్లను రాష్ట్ర ప్రభుత్వ మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే అవకాశం కల్పించడం జరుగుతోందన్నారు. మిగిలిన 10 శాతం టికెట్లను ఏ.పి.టి.ఎస్ వారి వెబ్‌సైట్ లిలిలి.బిఎబ.జీజూ.ఐనీల.తిని ద్వారా పొందవచ్చునని అన్నారు. అలాగే పరోక్షసేవాటికెట్లను కూడా మనమిత్ర వాట్సప్ మరియు ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చునన్నారు. శ్రీశైలానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా సేవలను పరోక్షంగా జరిపించుకునే వీలుగా దేవస్థానం ఈ పరోక్షసేవలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇంకా వారు మాట్లాడు తూ ఆయా పౌరసేవలను సమర్థవంతంగా, వేగంగా, పారదర్శకంగా అందించేందుకు వీలుగా వచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ విధానంలో పౌరులు పలు శాఖలకు సంబంధించిన ఆయా



సేవలను పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిం దన్నారు. ఆయా సేవలను సులభతరంగా అందిం చేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ నెంబరును 9552300009 అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్‌గా ఈ వాట్సాప్ విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిందన్నారు. కాగా ఈ మనమిత్ర వాట్సాప్ ద్వారా దేవదాయశాఖ పరిధిలోని పలు ఆలయాల దర్శనం టికెట్లు, ఆర్జితసేవాటికెట్లు, ప్రసాదాల టికెట్లు మరియు విరాళాలను చెల్లించే విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు.

ఈ క్రమములో వాట్సాప్ ద్వారా శ్రీశైలదేవస్థానం నందలి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను పొందవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయఅభిషేకం, ఆర్జితసామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామృత్యుంజయహోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన ఆయా 14 రకాల ఆర్జితసేవలకు సంబంధించిన సేవా టికెట్లను కూడా పొందవచ్చునని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా దర్శనం మరియు ఆర్జితసేవాటికెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. తదుపరి వారాంతపు రోజులు, సెలవురోజులు మరియు సోమవారం, ఇతర పర్వదినాలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ రోజులలో ముందస్తు టికెట్లు దొరకని భక్తులు టికెట్ అందుబాటులో ఉండే మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో ఆయా టికెట్లను పొందవచ్చు. ఆయా సేవాటికెట్లు పొందినవారు విధిగా మనమిత్ర లేదా ఆన్‌లైన్ ద్వారా పొందిన టికెట్ కాపీని ( హార్డుకాపీ) మరియు ఆధార్ కార్డు ఒరిజినల్ లేదా జిరాక్స్ కాపీని తప్పని సరిగా తెచ్చుకోవలసివుంటుందన్నారు.
ఆయా సేవాటికెట్లను స్కానింగ్ జరిపి సంబంధిత టికెట్లను ఒరిజినల్ ఆధార్ గుర్తింపు కార్డుతో సరిచూసిన తదుపరే భక్తులను ఆయా ఆర్జిత సేవలకు అనుమతించడం జరుగుతుందన్నారు. భక్తుల కోరిక మేరకు మరియు భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా ఆర్జితసేవల ప్రారంభ సమయానికంటే ఒక గంట ముందు వరకు కూడా అందుబాటును బట్టి భక్తులు మనమిత్ర మరియు ఆన్‌లైన్‌లో టికెట్లను పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు.
భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పలుచోట్ల మనమిత్ర వాట్సాప్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇక యథావిధిగా ప్రతీరోజు ఉదయం గం.4.30లనుంచి సర్వదర్శనం (ఉచిత దర్శనం)ఉంటుందన్నారు.

## వసతి గృహాల్లో సకల సదుపాయాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ గోకుల్ నగర్ లోని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వసతి గృహంలో ఉంటున్న విద్యార్థుల సంఖ్య గురించి ఆరా తీశారు, వారు ఎక్కడెక్కడి నుండి వచ్చారు, అలాగే వసతి గృహం లో ఉన్న సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు అనంతరం సీసీ కెమెరాల పనితీరును, వంటకు ఉపయోగించే పప్పు దినుసులు, బియ్యం, గుడ్ల నాణ్యత ను పరిశీలించి



వాటి సరఫరా గురించిన వివరాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలకి వెళ్లి భోజన తయారీ తీరు గురించి తెలుసుకొని.... విద్యార్థులతో మాట్లాడుతూ... ఈరోజు ఎం టిఫిన్ పెట్టారు...రుచికరంగా ఉందా అని కలెక్టర్ ఆరా అడిగారు కిచెన్ షెడ్ మరమ్మత్తు పనుల పురోగతి ని తెలుసుకొని పలు సూచనలను కలెక్టర్ తెలుపుతూ....వాటర్ పోవడానికి డ్రైనేజి వ్యవస్థ బాగుండాలని... నీరు ఎక్కడ ఆగకుండా ఉండేలా చూడాలన్నారు. వర్షపు నీటి సంరక్షణకు కావాల్సిన చర్యలను చేపట్టాలన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులను పరిశీలించి.... వసతి గృహంలో పరిసరాలు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, వసతి గృహ నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని వార్డెన్ కి తెలియజేశారు. అలాగే విద్యార్థులు కూడా బాగా చదువుకోవాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా... సమయాన్ని వృధా చేయకుండా...ఒక లక్ష్యం పెట్టుకొని అందుకు తగ్గట్టు గా కష్టపడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి బీసీ సంక్షేమ అధికారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## బిజినెస్

### మోనోషాక్ సస్పెన్షన్‌తో పల్సర్ 125, పల్సర్ 150.. ధర, ఫీచర్లు ఇవే



ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో కొత్త పల్సర్ మోటార్ సైకిళ్లను దేశీయంగా లాంచ్ చేసింది. 125, 150 సీసీ సెగ్మెంట్లలో వీటిని ఆవిష్కరించింది. మోనోషాక్ సస్పెన్షన్, రైడ్‌మోడ్, ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్స్ వంటి ఫీచర్లను కొత్తగా జోడించింది. క్లాసిక్ మోడళ్లలో వెనుక భాగంలో ఉండే డ్యూయల్‌షాక్ సస్పెన్షన్ స్థానంలో మోనోషాక్ తీసుకురావడం ఇదే తొలిసారి. దీంతోపాటు క్రాల్‌టెక్ అనే కొత్త ఫీచర్‌ను జోడించారు. ట్రాఫిక్‌లో పదే పదే థ్రాటిల్ ఇవ్వాల్సిన అవసరం లేకుండా బైక్ నెమ్మదిగా కదిలేందుకు ఈ ఫీచర్ సహాయపడుతుంది. ఇంజిన్ ఆగిపోకుండా చూస్తుంది.

**పల్సర్ 150 ఫీచర్లు**

కొత్త పల్సర్ 150.. 13.6 బీహెచ్‌పీ పవర్‌ను ఉత్పత్తి చేస్తుంది. సింగిల్ డిస్క్, ట్విన్ డిస్క్ వేరియంట్లలో లభిస్తుంది. సింగిల్ డిస్క్ వేరియంట్‌లో రోడ్, రెయిన్, స్పోర్ట్- 3 రైడింగ్ మోడ్‌లు ఉంటాయి. కలర్ ఎల్‌సీడీ డిస్‌ప్లే ఇచ్చారు. ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్, యూఎస్‌బీ టైప్-సీ ఛార్జింగ్ పోర్ట్ సదుపాయం ఉంది. ట్విన్ డిస్క్ వేరియంట్‌లో గూగుల్ మ్యాప్స్ నావిగేషన్‌తో కూడిన 5 అంగుళాల టీఎఫ్‌టీ డిస్‌ప్లే ఇచ్చారు. ఎల్‌ఈడీ ఇండికేటర్లు, హజార్డ్ ల్యాంప్స్, ఇంటిగ్రేటెడ్ స్టార్టర్ జనరేటర్ సదుపాయాలు ఉన్నాయి. సింగిల్ సీట్, స్పోర్టీ స్ప్లిట్ సీట్ ఆప్షన్లతో లభిస్తుంది.

**పల్సర్ 125 ఫీచర్లు**

ఇక పల్సర్ 125 ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులోని ఇంజిన్ 11.7 బీహెచ్‌పీ పవర్‌ను ఉత్పత్తి చేస్తుంది. బేస్ వేరియంట్ కలర్ ఎల్‌సీడీ డిస్‌ప్లే, ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్ సదుపాయంతో వస్తోంది. మిడ్, టాప్ వేరియంట్లలో రోడ్, రెయిన్, స్పోర్ట్ రైడింగ్ మోడ్‌లు ఉన్నాయి. 5 అంగుళాల టీఎఫ్‌టీ డిస్‌ప్లే ఉంటుంది. ఎల్‌ఈడీ ఇండికేటర్లు, హజార్డ్ లైట్లు, ఇంటిగ్రేటెడ్ స్టార్టర్ జనరేటర్ సదుపాయాలు ఉన్నాయి. ఈ వేరియంట్లలో స్టాండర్డ్‌గా టైప్-సి ఛార్జింగ్ పోర్ట్ సదుపాయం ఉంటుంది. సింగిల్ సీట్ లేదా స్ప్లిట్ సీట్ ఆప్షన్లతో లభిస్తుంది.

**పల్సర్ 150 ధర**

కొత్త పల్సర్ 150 ధర రూ.1.15 లక్షల (ఎక్స్‌షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. సింగిల్ డిస్క్ వేరియంట్ ధర రూ.1,15,233గా నిర్ణయించారు. ఇక ట్విన్ డిస్క్ సింగిల్ సీట్ ధర రూ.1,22,184, ట్విన్ డిస్క్ స్ప్లిట్ సీట్ వేరియంట్ ధర రూ.1,23,187గా కంపెనీ నిర్ణయించింది.

**పల్సర్ 125 ధర**

పల్సర్ 125 మొత్తం నాలుగు వేరియంట్లలో లభిస్తుంది. బేస్ వేరియంట్ ధరను రూ.92,990గా నిర్ణయించారు. ఎస్‌టీడీ సింగిల్ సీట్ రూ.99,291, ఎస్‌టీడీ స్ప్లిట్ సీట్ రూ.1,00,288, ప్రీమియం స్ప్లిట్ సీట్ ధర రూ.1,04,318గా కంపెనీ పేర్కొంది.

## రెండు వారాల వరుస నష్టాలకు బ్రేక్..
# లాభాల్లో దూసుకెళ్తున్న స్టాక్ మార్కెట్‌లు

లవరుసగా రెండు వారాలపాటు నష్టాలను చవిచూసిన దేశీయ స్టాక్ మార్కెట్లకు సోమవారం జోష్ వచ్చింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు 2 శాతం వరకు తగ్గడంతో సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. ఇవాళ ఉదయం ట్రేడింగ్ మొదలైనప్పుడు, బీఎస్‌ఈ సెన్సెక్స్ 88 పాయింట్ల లాభంతో 77,629 వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 33 పాయింట్ల లాభంతో 24,285 వద్ద ట్రేడయ్యాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో రంగాల వారీగా చూస్తే మెటల్ షేర్లలో కొనుగోళ్ల సందడి కనిపించింది. నిఫ్టీ మెటల్ ఇండెక్స్ దాదాపు 1 శాతం లాభపడింది. అదేవిధంగా నిఫ్టీ మీడియా, ఆయిల్, గ్యాస్, ఐటీ, ఆటో, ప్రైవేట్ బ్యాంకులు, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు కూడా సానుకూలంగా కదలాడుతున్నాయి. అయితే నిఫ్టీ హెల్త్‌కేర్, ఫార్మా, ఎఫ్ఎంసీజీ, రియల్టీ రంగాల సూచీలు మాత్రం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. విశ్లేషకుల అంచనా ప్రకారం.. సమీప భవిష్యత్తులో నిఫ్టీ 24,200 నుంచి 24,600 పాయింట్ల మధ్య పరిమిత శ్రేణిలో కదలాడవచ్చు. దేశీయ ఆర్థికవ్యవస్థ బలంగా ఉండటం, కంపెనీల ఫలితాలు మెరుగ్గా ఉండటం మార్కెట్‌కు మద్దతు ఇస్తున్నప్పటికీ, అధిక ముడి చమురు ధరలు, అంతర్జాతీయ ఉద్రిక్తతలు లాభాలకు అడ్డుకట్ట వేయవచ్చని వారు భావిస్తున్నారు. బ్రెంట్ క్రూడ్



బ్యారెల్ ధర 93 డాలర్ల వద్ద ఉండటం, పశ్చిమాసియా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి అంశాలు మార్కెట్‌పై ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# యూపీఐ సేవలకు పదేళ్లు.. డిజిటల్ పేమెంట్స్‌లో విప్లవం

**న్యూఢిల్లీ:** యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సేవలు అందుబాటులోకి వచ్చి పదేళ్లు అవుతోంది. 2016, ఆగస్టు 25వ తేదీన యూపీఐ లావాదేవీలను ప్రభుత్వం లాంచ్ చేసింది. డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో.. యూపీఐ దశాబ్ధ కాలాన్ని అందుకున్నది. దేశీయ డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థను బలోపేతం చేయడం యూపీఐ విధానం వెన్నుముకగా నిలుస్తోంది. 2016-17లో 1.78 కోట్లుగా ఉన్న వార్షిక యూపీఐ ట్రాన్‌జాక్షన్ వాల్యూమ్ .,. 2025-26 నాటికి 24,162 కోట్లకు చేరుకున్నది. దాదాపు 13 వేల రెట్లు లావాదేవీల సంఖ్య పెరిగిపోయిందని ఆర్థిక శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది. అయితే ఇదే సమయంలో.. ట్రాన్‌జాక్షన్ వాల్యూమ్ 0.07 నుంచి 314 లక్షల కోట్లకు చేరుకున్నట్లు ఆర్థిక శాఖ తెలిపింది. ట్రాన్‌జాక్షన్ వాల్యూ సుమారు 4వేల రెట్లు అధికంగా పెరిగినట్లు అంచనా వేశారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్పీసీఐ)ని 2016లో లాంచ్ చేశారు. ఆర్బీఐ ఆధీనంలో ఎన్పీసీఐ పనిచేస్తుంది.ఇక భారతీయ డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థలో యూపీఐ ఓ ప్రత్యేక పేమెంట్ వ్యవస్థగా గుర్తింపు పొందింది. ట్రాన్‌జాక్షన్ వాల్యూమ్ 188 శాతం, ట్రాన్‌జాక్షన్ వాల్యూ 155 శాతం పెరిగినట్లు సీఏజీఆర్ ప్రకారం తెలిసింది. బ్యాంకింగ్ వ్యవస్థ మెరుగ్గా ప్రదర్శించడం వల్ల యూపీఐ వ్యవస్థ కూడా వృద్ధి చెందినట్లు తెలుస్తోంది. 2016లో యూపీఐ సేవలను కేవలం 44 బ్యాంకులు మాత్రమే ప్రారంభించాయని, కానీ జూలై 2026 నాటికి ఆ సంఖ్య 741కు చేరినట్లు తెలిసింది. 2026లో యూపీఐ ద్వారా సగటున రోజుకు సుమారు 66 కోట్ల లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. భారత డిజిటల్ పేమెంట్స్‌లో 2025-26 సీజన్‌కు యూపీఐ షేర్ 84 శాతంగా నిలిచింది. యూపీఐ విధానం ప్రపంచంలోనే అతిపెద్ద రియల్ టైం పేమెంట్ సిస్టమ్‌గా గుర్తింపు పొందినట్లు అంతర్జాతీయ ద్రవ్య నిధి పేర్కొన్నది. ప్రస్తుతం యూపీఐ ప్లాట్‌ఫామ్ 11 దేశాల్లో ఆపరేషన్‌లో ఉన్నది. యూఏఈ, ఫ్రాన్స్, భూటాన్, శ్రీలంక, నేపాల్, సింగపూర్, మారిషెస్, ఖతార్, కంబోడియా, గ్రీస్, మాల్దీవులు ఈ విధానాన్ని వినియోగిస్తున్నాయి. 2016 ఆగస్టు నెలలో యూపీఐ ద్వారా 90 వేల లావాదేవీలు జరిగాయి. ఇక 2026 మే నెలలో లావాదేవీల సంఖ్య సగటున 2300 కోట్లకు పెరిగిటన్లు అంచనా వేశారు.

## టపాటపా 2 వికెట్లు కోల్పోయిన శ్రీలంక..
# భారత్ గుప్పిట్లో కొలంబో టెస్టు!

కొలంబో టెస్టులో భారత జట్టు పట్టుబిగించింది. దేవ్‌దత్ పడిక్కల్(117), ధ్రువ్ జురెల్(115 నాటౌట్) శతకాలతో తొలి ఇన్నింగ్స్‌ను 503/9 వద్ద డిక్లేర్ చేసిన టీమిండియా.. రెండు కీలక వికెట్లతో శ్రీలంకను ఒత్తిడిలో పడేసింది. వర్షం అంతరాయం నడుమ కొన్ని ఓవర్లే సాధ్యపడడంతో లంక బతికిపోయింది. ప్రస్తుతం 494 పరుగుల ఆధిక్యంలో ఉన్న గిల్ సేన బౌలర్లు విజృంభిస్తే మూడో రోజు మ్యాచ్‌ను శాసించడం ఖాయం. టెస్టు సిరీస్‌పై కన్నేసిన భారత జట్టు కొలంబోలో పటిష్ట స్థితిలో నిలిచింది. రెండో రోజూ మిడిలార్డర్ మెరుపులతో భారీ స్కోర్ చేసిన టీమిండియా.. మ్యాచ్‌ను తమ గుప్పిట్లోకి తీసుకుంది. ధ్రువ్ జురెల్(115 నాటౌట్), రిషభ్ పంత్(117) మెరుపులతో తొలి ఇన్నింగ్స్‌ను 5039 వద్ద డిక్లేర్ చేసిన గిల్ సేనకు బౌలర్ల విజృంభణ తోడైంది. ఆఖరి సెషన్‌లో శ్రీలంకను దెబ్బకొడుతూ ప్రసిధ్ కృష్ణ(1-1), మానవ్ సుతార్(1-6) చెరొక వికెట్ తీశారు. ఓపెనర్ లహిరు ఉడార(1)ను ప్రసిధ్ బోల్తా కొట్టించగా.. ప్రభాత జయసూర్య(2)ను ఎల్బీగా పెవిలియన్ పంపాడు మానవ్. దాంతో.. రెండోరోజు ఆట ముగిసే సరికి కమిల్ మిశారా (5 నాటౌట్) క్రీజులో ఉండగా 8 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది లంక. తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టు ఇంకా 495 పరుగులు వెనకబడి ఉంది.

**పంత్, జురెల్ దూకుడు**

ఓవర్‌నైట్ స్కోర్ 300/5తో రెండో రోజు ఆట ఆరంభించిన టీమిండియా.. ధ్రువ్ జురెల్(115 నాటౌట్) సెంచరీ, రిషభ్




పంత్(63) అర్ధ శతకంతో భారీ స్కోరందించారు. లంక బౌలర్లను విసిగెత్తించిన ఈ జోడీ.. శతక భాగస్వామ్యంతో విరుచుకుపడింది. ప్రత్యర్థి పేస్, స్పిన్ బౌలర్లపై పంత్ ఎదురుదాడికి దిగగా.. జురెల్ తన స్టయిల్లో దంచేశాడు. టీ బ్రేక్ అనంతరం.. వర్షంతో ఆట ఆలస్యంగా మొదలైనా.. జురెల్ టెస్టుల్లో రెండో సెంచరీ సాధించాడు. అతడి వంద కోసం ఎదురు చూసిన కోచ్ గౌతం గంభీర, కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. 504జ9 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. లంక బౌలర్లలో ఫెర్నాండో నాలుగు వికెట్లు తీయగా.. జయసూర్య, నువాంత తలా రెండేసి వికెట్లు, లహిరు కుమార ఒక వికెట్‌తో రాణించారు.

# మైదానంలో గొడవ.. యశస్వి, ఫెర్నాండోకు భారీ జరిమానా..!

భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ అసితా ఫెర్నాండో లు భారీ మూల్యం చెల్లించారు. కొలంబో టెస్టులో తొలి రోజు మైదానంలో గొడవ పడినందుకు ఇద్దరికి భారీ జరిమానా పడింది. ఐసీసీ కోడ్ ఉల్లంఘనకు పాల్పడినందున యశస్వీ, ఫెర్నాండో మ్యాచ్ ఫీజులో కోత విధించింది. మ్యాచ్ రిఫరీ ఫిర్యాదు మేరకు ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది ఐసీసీ. ఐసీసీ నియమావళిని ఉల్లంఘించినందుకు భారత క్రికెటర్ యశస్వీ జైస్వాల్, శ్రీలంక పేసర్ అసితా ఫెర్నాండోకు భారీ జరిమానా పడింది. కొలంబో టెస్టులో రోజైన ఆదివారం.. మైదానంలో గొడవకు దిగిన ఇద్దరూ రిఫరీ ముందు తమ పొరపాటును అంగీకరించారు. దాంతో.. మరోసారి ఇలాంటి తప్పిదానికి పాల్పడకుండా మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది ఐసీసీ. లెవల్ 1 నిబంధనను అతిక్రమించినందుకు ఊహించినట్టుగానే వీరికి ఫైన్‌తో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది ఐసీసీ.



**జరిగింది ఇది..**

కొలంబో టెస్టులో ఓపెనర్ కేఎల్ రాహుల్ విఫలమైనా.. యశస్వీ జైస్వాల్ క్రీజునంటుకున్నాడు. అర్ధ శతకానికి చేరువైన అతడిని అసితా ఫెర్నాండో ఔట్ చేశాడు. 45 పరుగుల వద్ద యశస్వీ వికెట్ తీసిన లంక పేసర్.. మాటల యుద్ధానికి తెరతీశాడు. దాంతో, యశస్వీకి కోపమొచ్చింది. పెవిలియన్ వెళ్లాల్సిన అతడు.. 'ఏం అన్నావు' అంటూ గుర్రుగా ఫెర్నాండో వైపు నడిచాడు. ఫెర్నాండో సైతం తగ్గకపోవడంతో వీరిద్దరి మధ్య గొడవ పెద్దదయ్యేలా కనిపించింది. అయితే.. పరిస్థితిని గమనించిన లంక కెప్టెన్ ధనుంజయ డిసిల్వా ఇద్దరిని నిలువరించి దూరం పంపించేశాడు. పడిక్కల్(117) సెంచరీతో తొలి రోజును టీమిండియా 300/5తో ముగించిన విషయం తెలిసిందే.

## స్పోర్ట్స్

### రెండేళ్లకు పిలుపు.. భారత సిరీస్‌తో 'స్వీట్ మ్యాంగోస్' పేసర్ పునరాగమనం..!





ఐపీఎల్‌లో 'స్వీట్ మ్యాంగోస్' పోస్ట్‌తో వైరలైన అఫ్గనిస్థాన్ పేసర్ నవీన్ ఉల్ హక్ అంతర్జాతీయ పునరాగమనానికి వేళైంది. ఫిట్‌నెస్ సమస్యల కారణంగా ఆసియా కప్ టోర్నీకి దూరమైన ఈ స్పీడ్‌స్టర్ భారత పర్యటనకు ఎంపికయ్యాడు. త్వరలో జరుగనున్న మూడు టీ20ల సిరీస్‌కోసం అతడు ఇండియా వస్తున్నాడు. రెండేళ్లుగా జట్టుకు దూరమైన అతడు తనకు అచ్చొచ్చిన నేలపై చెలరేగిపోవాలని భావిస్తున్నాడు. అఫ్గనిస్థాన్ పేసర్ నవీన్ ఉల్ హక్ అంతర్జాతీయ క్రికెట్‌లో పునరాగమనం చేయనున్నాడు. దాదాపు రెండేళ్ల క్రితం చివరి టీ20 సిరీస్ ఆడిన నవీన్.. భారత పర్యటనకు ఎంపికయ్యాడు. త్వరలో జరుగనున్న మూడు టీ20ల సిరీస్‌తో అతడు మళ్లీ అఫ్గన్ జెర్సీతో కనిపించనున్నాడు. గాయం నుంచి కోలుకొని.. దేశవాళీ క్రికెట్‌లో రాణించిన ఈ ఎడమచేతివాటం పేసర్ రాకతో కాబూలీ బౌలింగ్ దళం పటిష్టంగా మారింది. అలానే అనుభవజ్ఞుడైన గుల్బదిన్ నబీ ఎంపికతో మిడిలార్డర్‌లో బ్యాటింగ్ కష్టాలు తొలగినట్టే. 2023 వన్డే ప్రపంచకప్ అనంతరం నవీన్ 50 ఓవర్ల ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇక కెప్టెన్‌గా ఇబ్రహీం జద్రాన్‌కు ఇదే మొదటి సిరీస్. అలానే అన్‌క్యాప్డ్ బ్యాటరైన నూర్ రహమాన్ బ్యాకప్ వికెట్ కీపర్‌గా స్క్వాడ్‌లోకి వచ్చాడు. ఎప్పటిలానే స్పిన్ విభాగంలో.. నలుగురికి చోటు దక్కింది. మాజీ సారథి రషీద్ ఖాన్, నబీ, నూర్ అహ్మద్, ఖరోటిలు భారత బ్యాటర్లను ఇరుకున పెట్టే అవకాశముంది. సెప్టెంబర్ 13, 15, 17వ తేదీల్లో టీ20 మ్యాచుల్లో భారత్, అఫ్గనిస్థాన్ తలపడనున్నాయి. అఫ్గనిస్థాన్ స్క్వాడ్ : ఇబ్రహీం జద్రాన్(కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్(కెప్టెన్), నూర్ రహమాన్(వికెట్ కీపర్), సెడీకుల్లా అటల్, డార్విష్ రసూలి. అజ్మతుల్లా ఒమర్‌జాయ్, గుల్బదిన్ నబీ, మొహమ్మద్ నబీ, రషీద్ ఖాన్, నాన్‌గ్యాల్ ఖరోటి, నూర్ అహ్మద్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫారూఖీ, అబ్దుల్లా అహ్మద్జాయ్, నవీన్ ఉల్ హక్.

# 'ఇరుముడి' బాక్సాఫీస్ ప్రభంజనం.. 2026లో అత్యధిక ఫుట్‌ఫాల్స్ సాధించిన తెలుగు సినిమా!




మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద తన జోరును ఏమాత్రం తగ్గించడం లేదు. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి భారీ స్పందన అందుకుంటున్న ఈ ఎమోషనల్ యాక్షన్ డ్రామా.. వరుసగా రికార్డులు బద్దలు కొడుతూ దూసుకుపోతోంది. ఇప్పటికే తొలి వీకెండ్‌లోనే రూ.80 కోట్ల గ్రాస్ మార్క్‌ను అత్యంత వేగంగా అందుకున్న ప్రాంతీయ చిత్రాల్లో ఒకటిగా నిలిచిన ఈ సినిమా.. తాజాగా మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. 'ఇరుముడి' 2026లో విడుదలైన తెలుగు సినిమాల్లో తొలి ఆదివారం అత్యధిక మంది ప్రేక్షకులు థియేటర్లకు వచ్చిన చిత్రంగా నిలిచింది. ఫుట్‌ఫాల్స్ పరంగా ఈ సినిమా సరికొత్త రికార్డు నమోదు చేయడం ఇప్పుడు టాలీవుడ్ ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా ఈ ఘనతను టికెట్ ధరల పెంపు లేకుండానే, అలానే హాలీడేస్ కూడా లేని సమయంలో ఈ ఘనత సాధించడం విశేషం. సాధారణ టికెట్ ధరలతోనే ప్రేక్షకులు భారీ సంఖ్యలో థియేటర్లకు రావడం 'ఇరుముడి'పై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. సినిమాకు వచ్చిన పాజిటివ్ టాక్, మౌత్ పబ్లిసిటీ 'ఇరుముడి'కు ప్రధాన బలంగా మారింది. సినిమా చూసిన ప్రేక్షకులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు సిఫార్సు చేయడంతో థియేటర్లకు వచ్చే వారి సంఖ్య మరింత పెరిగినట్లు తెలుస్తోంది. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు ఎమోషనల్ సన్నివేశాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మంచి స్పందన లభిస్తోంది. దీంతో కేవలం ఓపెనింగ్ వీకెండ్‌కే పరిమితం కాకుండా.. లాంగ్ రన్‌లోనూ సినిమా భారీ వసూళ్లు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వరుస రికార్డులతో దూసుకుపోతున్న 'ఇరుముడి'.. రవితేజ కెరీర్‌లో అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచే దిశగా పయనిస్తోంది. ఇప్పటికే ఓపెనింగ్ వీకెండ్‌లో భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా.. సోమవారం నుంచి కూడా బాక్సాఫీస్ వద్ద అదే జోరును కొనసాగిస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది. ప్రేక్షకుల సపోర్ట్ ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఈ సినిమా మరిన్ని బాక్సాఫీస్ మైలురాళ్లను అందుకోవడం ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. 'ఇరుముడి' చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహించారు. ఎమోషన్, యాక్షన్ అంశాలను సమతూకంగా మేళవిస్తూ ఆయన తెరకెక్కించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. రవితేజతో పాటు సినిమాలో సాయి కుమార్, ప్రియా భవానీ శంకర్, బేబీ నక్షత్ర కీలక పాత్రలు పోషించారు.మొదటి వీకెండ్‌లోనే రూ.80 కోట్లకు పైగా గ్రాస్ సాధించడం, ఇప్పుడు 2026లో అత్యధిక తొలి ఆదివారం ఫుట్‌ఫాల్స్ నమోదు చేసిన తెలుగు చిత్రంగా నిలవడం ద్వారా 'ఇరుముడి' బాక్సాఫీస్ రన్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది.




# సర్దార్ 2 ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే.. ఆసక్తి రేకెత్తిస్తోన్న కార్తీ లుక్

కోలీవుడ్ నటుడు కార్తీ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం సర్దార్. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి సీక్వెల్ సర్దార్ 2 వస్తుందని తెలిసిందే. మిషన్ కంబోడియా నేపథ్యంలో సాగే సర్దార్ 2 లో తంగలాన్ ఫేం మాళవిక మోహనన్, అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ సామ్ సి.ఎస్ ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి మ్యూజికల్ ప్రమోషనల్ అప్‌డేట్ వచ్చింది. సర్దార్ 2 మీఎఱశ్రీఎవవతీఖ ఫస్ట్ సింగిల్‌ను రేపు లాంచ్ చేయనున్నట్టు తెలియజేస్తూ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. పోస్టర్‌లో కార్తీ మురుగన్ శూలాన్ని చేతపట్టుకొని ఉండగా.. మరోవైపు నెమళ్లను చూడొచ్చు. తాజా లుక్ సాంగ్ ఎలా ఉండబోతుందని క్యూరియాసిటీ పెంచేస్తుంది. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని పాన్-ఇండియా స్థాయిలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సర్దార్ 2ను కథానుగుణంగా కజకిస్తాన్, అజర్‌బైజాన్, జార్జియాలో చిత్రీకరించేలా ప్లాన్ చేసిందట పీఎస్ మిత్రన్ టీం.



# ది ప్యారడైజ్ ప్రమోషన్స్ టైం.. గెట్ రెడీ అంటోన్న నాని టీం..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ది ప్యారడైజ్ (ఒఎజు ౖాూ=ూణ×ూజు). దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మోహన్ బాబు, తనికెళ్లభరణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన నాని, మోహన్ బాబు పోస్టర్లు, గ్లింప్స్ తోపాటు టీజర్ సినిమాపై హైప్ పెంచేస్తున్నాయి. ది ప్యారడైజ్‌పై ఇప్పటికే రెండు రిలీజ్ డేట్స్‌లో మార్పులు చేశారని తెలిసిందే. ఫైనల్‌గా సెప్టెంబర్ 24న 2026 గ్రాండ్‌గా విడుదల కానుంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా విడుదలకు ఇంకో నెల మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో నాని టీం ఇక ప్రమోషనల్ ప్లాన్‌తో బిజీగా మారబోతుందన్న వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. కీర్తి సురేశ్‌పై వచ్చే స్పెషల్ సాంగ్ త్వరలో విడుదల చేయనున్నారు. ఈ సాంగ్ లాంచ్‌తో ప్రమోషనల్ ప్లాన్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. తెలుగుతోపాటు ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానున్నఈ మూవీలో నాని నయా అవతార్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ తెప్పించడం ఖాయమని రషెష్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. మొత్తానికి త్వరలోనే నాని టీం ప్రమోషన్స్ షురూ కాబోతున్నాయన్న వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు గురి చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ జాగా మనదే.. అంటూ గూస్‌బంప్స్ తెప్పించే డైలాగ్‌తో షురూ అయిన ది ప్యారడైజ్ టీజర్లో మే ప్యారే ప్యారడైజ్ వాసియో అంటూ మోహన్ బాబు స్టైలిష్ ఎంట్రీ ఇవ్వగా.. సర్కార్ ఉన్నది ఈ దొరల కోసమా..? జనం కోసమా..? అంటూ సాగే సంభాషణలు.. మరోవైపు ఛీ అని ఛీదరించుకునే నలుపురంగే మన జెండా.. కాకే దాని మీద గుర్తు అంటూ..నాని ఓ జాతికి నాయకత్వం వహించే నాయకుడిగా అదిరిపోయే యాక్టింగ్‌తో బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని టీజర్ చెప్పకనే చెబుతోంది. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్‌లో నటిస్తుండగా.. కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# భూలోకంలో బాయ్స్ వదులుతారా?.. ఫుల్ ఫన్‌గా ట్రైలర్

అల్లరి నరేష్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక'. కామెడీ గోస్ కాస్మిక్ అన్నది ట్యాగ్‌లైన్ ఈ సినిమాకు చంద్రమోహన్ చింతాడ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్-- హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, టీజర్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే ఫుల్ కామెడీని తలపిస్తోంది. ఇంద్రలోకం నుంచి భూలోకానికి వచ్చిన రంభ, ఊర్వశి, మేనక ఎలాంటి ఇబ్బందులు పడ్డారనే కాన్సెప్ట్‌తో ఈ మూవీని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కాగా.. ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతమందిస్తున్నారు. ఈ మూవీలో నరేష్ వీకే, వెన్నెల కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబరు 4న గ్రాండ్ రిలీజ్ కానుంది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967